నేడు డయల్ యువర్ డీఎం

పరకాల, మార్చి 25: ఆర్టీసీ పరకాల డిపో పరిధిలో ప్రయాణికుల సమస్యలపై సలహాలు, సూచనలు స్వీకరించేందుకు బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ ఎం.రవిచందర్ ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3గంటల నుంచి 4గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో డిపో పరిధిలోని ప్రయాణికులు సమస్యలు, సూచన సలహాలు ఇచ్చేందుకు 96669 19190 సెల్ నంబర్‌కు డయల్ చేసి తెలియజేయాలని కోరారు.

నేడు విద్యుత్ బంద్

హనుమకొండ, మార్చి 25: హనుమకొండ పట్టణ పరిధిలో పలు ప్రాంతాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ఆపరేషన్ డీఈజీ సాంబరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా బుధవారం వడ్డెపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటిగంట వరకు సప్తగిరికాలనీ, ఆర్టీసీ కాలనీ, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ప్రశాంత్‌నగర్ (రామాలయం, పోచమ్మ టెంపుల్), తేజస్వీ స్కూల్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 38మందికి జరిమానా

సుబేదారి, మార్చి 25: హనుమకొండ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 38మంది రూ.40,900 జరిమానా విధించారు. ఈమేరకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జీ సీతారెడ్డి తెలిపారు.

మే 1 నుంచి ఉచిత వేసవి క్రీడాశిక్షణ శిబిరాలు

హనుమకొండ చౌరస్తా, మార్చి 25: జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మే 1నుంచి 31 వరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా వేసవి క్రీడాశిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి గుగులోత్ అశోక్‌కుమార్‌నాయక్ తెలిపారు. వీటి నిర్వహణకు పీడీలు, పీఈటీలు, అనుభవజ్ఞులైన సీనియర్ క్రీడాకారులు ఏప్రిల్ 15లోగా ఇండోర్ స్టేడియంలోని డీఎస్ఏ ఆఫీస్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే శిక్షకులకు ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం అందజేస్తారన్నారు. రోజూ ఉదయం 6 నుంచి 8గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

మెట్టుగుట్టపై హుండీల లెక్కింపు

మడికొండ, మార్చి 25: మెట్టుగుట్టపై మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఏర్పాటు చేసిన పది హుండీలను మంగళవారం లెక్కించారు. శ్రీదుర్గేశ్వరస్వామి దేవస్థానం ఈవో ప్రసాద్ సమక్షంలో లెక్కించగా శ్రీస్వయంభూలింగేశ్వర స్వామి ఆలయానికి రూ.2,57,619, శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయానికి రూ. 37,648 ఆదాయం వచ్చింది. మహాశివరాత్రికి సేవా టికెట్ల ద్వారా రూ. 4,27,282 ఆదాయం సమకూరింది. ఈవో శేషుభారతి, అర్చకులు రాగిచేడు అభిలాషశర్మ, పరాశరం విష్ణువర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★వరంగల్ హైవే రఘునాథపల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

TOURS & TRAVELS
★16/04/25 అయోధ్య, కాశీ, నేపాల్, ముక్తినాథ్ యాత్ర & 09/05/25 సరస్వతీ పుష్కరాలు, చార్‌ధామ్ యాత్ర. రై+బ+భో+వ. భాగ్యలక్ష్మి టూర్స్. Ph: 9397617094.
NT-1899

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కాసులు కురిపిస్తున్న ఎల్ ఆర్ఎస్

- ఇప్పటికే రూ.35కోట్లు వసూలు
- 31 వరకు మరో రూ.50కోట్లు అంచనా

వరంగల్, మార్చి 25 : ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) బల్దియాకు కాసులు కురిపిస్తోంది. వారం రోజులుగా బల్దియాలో ఎల్ఆర్ఎస్ జాతర కనిపిస్తోంది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపుల్లో జరిగిన తప్పులను సరిదిద్దే అవకాశం కల్పించడంతో అనేక మంది దరఖాస్తుదారులు ముందుకు వస్తున్నారు. 1,00,992 దరఖాస్తులు రాగా, అందులో 8,169 ల్యాండ్స్ ప్రొహిబిటెడ్ కావడంతో ఆయా దరఖాస్తులను తిరస్కరించారు. మరో వెయ్యి దరఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించారు. ఫీజు ఇంటిమేట్ లెటర్లు సుమారు 50వేల మందికి పంపారు. అందులో ఇంకా అనేక మందికి ఫీజు ఇంటిమేషన్ లెటర్ వెళ్లాల్సి ఉంది. ఫీజు చెల్లించాలనుకునే వారు డాక్యుమెంట్, రూ.వెయ్యి చెల్లించిన ఎల్ఆర్ఎస్ రశీదు తీసుకు వస్తే చెల్లించాల్సిన ఫీజు, రాయితీ ఎంతో సిబ్బంది చెబుతున్నారు. ఫీజు చెల్లించే వారితో ఫీజు కట్టిస్తున్నారు. ఇందుకు బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు పెట్టి ఫీజులు తీసుకుంటున్నారు.

రూ.35కోట్లకు పైగా ఫీజులు

ఎల్ఆర్ఎస్ ద్వారా బల్దియాకు పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతోంది. బల్దియాకు ఇప్పటివరకు సుమారు రూ.35కోట్లకు పైగా ఎల్ఆర్ఎస్ ఫీజు వచ్చింది. 3వేలకు పైగా దరఖాస్తుదారులు ఫీజు చెల్లించారు. సుమారు 35వేలకు పైగా దరఖాస్తులు ఫీజులు చెల్లించేందుకు అప్రూవల్ అయ్యాయి. రోజూ ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించేవారి సంఖ్య పెరుగుతోంది. ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించే వెసులుబాటు ఉండటంతో దరఖాస్తుదారులు ఇంటి నుంచే స్మార్ట్ ఫోన్‌లో ఎల్ఆర్ఎస్ సైట్ ద్వారా చెల్లిస్తున్నారు. ఫీజు చెల్లించే విధానం సులువుగా ఉండటంతో చాలామంది చెల్లిస్తున్నారు.

మరో రూ.50కోట్లు అంచనా

ఎల్ఆర్ఎస్‌పై 25శాతం రాయితీ చివరి గడువు మార్చి 31నాటికి మరో రూ.50కోట్లు వస్తాయనే అంచనాలతో అధికారులు ఉన్నారు. 3వేలకు పైగా దరఖాస్తుదారులు చెల్లించిన ఫీజుల ద్వారా సుమారు రూ.35కోట్ల ఆదాయం వస్తే గడువు చివరి నాటికి మరింత పెరిగే అవకాశం ఉంది.

ఆలస్యంగా ఐటీఐ ప్రాక్టికల్స్ ప్రశ్నపత్రాల అందజేత

వరంగల్ ఐటీఐ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం.. సోషల్ మీడియాలో వైరల్

హనుమకొండ చౌరస్తా, మార్చి 25 : వరంగల్ ఐటీఐ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది. మంగళవారం జరిగిన అన్ని ట్రేడ్‌ల ప్రాక్టికల్ పరీక్షల ప్రశ్నపత్రాలను ఆలస్యంగా ఇవ్వడంతో వారు ఇబ్బంది పడ్డారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అధికారులు అప్రమత్తమై విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. 2019 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ప్రాక్టికల్స్‌లో ఫెయిల్ అయ్యారు. 13 కాలేజీలకు చెందిన 69 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రత్యేక అనుమతి తీసుకొని వరంగల్ ములుగు రోడ్డులోని ప్రభుత్వ ఐటీఐలో పరీక్షకు హాజరయ్యారు. ఉదయం 9.30 ప్రశ్నపత్రాలు అందించాల్సి ఉండగా ప్రిన్సిపాల్ మంగనూరి చందర్ నిర్లక్ష్యంతో సుమారు గంట ఆలస్యంగా ఇచ్చినట్లు విద్యార్థులు ఆరోపించారు. పరీక్షకు ముందుగానే ప్రశ్నపత్రాలు ప్రింట్ తీసుకుని విద్యార్థులకు ఇవ్వాల్సి ఉండగా సర్వర్ సమస్యతో ఫోన్ నుంచి డౌన్‌లోడ్ చేసినట్లు తెలిసింది. ఈ విషయమై ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా తానే స్వయంగా ప్రశ్నాపత్రాలు ప్రింట్ తీసి అందజేశానని, ఆలస్యం జరగలేదని తెలిపారు. కాగా, ఐటీఐకి ఉన్న బీఎస్ఎన్ఎల్ నెట్ బిల్లు రూ. 6 వేలు చెల్లించకపోవడంతో అధికారులు కనెక్షన్ కట్ చేశారు. సోమవారం నుంచి ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతున్నాయని అధికారులను అభ్యర్థించడంతో మళ్లీ కనెక్షన్ ఇచ్చారు. అయితే ప్రశ్నపత్రాలు మెయిల్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉండగా, నెట్ కనెక్షన్ లేకపోవడం, పరీక్ష సమయంలో బీఎస్ఎన్ఎల్ అధికారులను బతిమిలాడుకోవడంపై విద్యార్థులు, తల్లిదండ్రులు మండిపడుతున్నారు.

వ్యభిచార కేసులో ఏడేళ్ల జైలు

వరంగల్ లీగల్, మార్చి 25: ఓ బాలికకు మాయమాటలు చెప్పి వ్యభిచారగృహానికి అమ్మిన నేరస్తులకు ఏడేళ్ల జైలు శిక్షతోపాటు జరిమానా విధిస్తూ వరంగల్ జిల్లా రెండో అదనపు జిల్లా జడ్జి మనీషా శ్రావణ్ ఉన్నమ్ మంగళవారం తీర్పు ఇచ్చారు. హసన్‌పర్తి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రాకు చెందిన బాలిక 2024 మార్చి 10న ఉద్యోగం కోసం హైదరాబాద్ వెళ్లి ఎంజీబీఎస్‌లో దిగిన ఆమెకు అదే వయసున్న ఇద్దరు బాలికలు పరిచయ్యారు. తాము కూడా ఉద్యోగం కోసం వెతుకుతున్నామని నమ్మబలికి తమ ఇంటికి తీసుకెళ్లారు. ఆ తర్వాత రెండు రోజులకు వ్యభిచార గృహాలతో సంబంధం ఉన్నవారికి బాలికను అమ్మేశారు. అక్కడి నుంచి కారులో ఆమెను వరంగల్ నగర సమీపంలోని వంగపహాడ్ లో వ్యభిచారం నిర్వహించే ముఠా కొని వ్యభిచార రొంపిలోకి దించాలని ప్రయత్నించారు. ప్రమాదాన్ని పసిగట్టి బాలిక తప్పించుకుని పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి తనను వ్యభిచారంలోకి దించేందుకు ప్రయత్నించిన ముద్దంగుల చందన, పాకనాటి శివమ్మ, పాకనాటి మమత, శ్యామ్‌రావు కావ్య, అన్వేశ్‌పై ఫిర్యాదు చేయగా హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. నాటి కాజీపేట ఏసీపీ పీ తిరుమల్ దర్యాప్తు చేసి నేరస్తులకు శిక్ష పడేలా సరైన సాక్షాధారాలు సేకరించి కోర్టు ఎదుట ప్రవేశపెట్టారు. కోర్టు డ్యూటీ హెడ్ కానిస్టేబుల్ వీ రవీందర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోషిని వాదించారు. నేరం రుజువు కావడంతో జడ్జి ఏడేళ్ల జైలు శిక్షతో పాటు ప్రతి నేరస్తుడికి రూ.6వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

చలివేంద్రం ప్రారంభించిన ఎన్పీడీసీఎల్ సీఎండీ

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

హనుమకొండ, మార్చి 25: హనుమకొండ సర్కిల్ ఆవరణలో హోప్‌పుల్ హార్ట్స్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేవీ జాన్సన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్పీడీసీఎల్ ఉద్యోగులు విధుల నిర్వహణలో టెక్నికల్‌గా నైపుణ్యం కలిగి ఉండటంతోపాటు సామాజిక బాధ్యతలోనూ ముందుంటారని పేర్కొన్నారు. ఎన్పీడీసీఎల్ ఇన్‌చార్జి డైరెక్టర్లు బీ అశోక్‌కుమార్, టీ సదర్‌లాల్, వీ తిరుపతిరెడ్డి, టీ మధుసూదన్, సీజీఎంలు రవీంద్రనాథ్, వెంకటరమణ, జీఎంలు వేణుబాబు, హనుమకొండ ఎస్ఈ పీ మధుసూదన్‌రావు, వరంగల్ ఎస్ఈ గౌతమ్‌రెడ్డి, హోప్‌పుల్ హార్ట్స్ సొసైటీ ప్రతినిధులు ఫాతిమారెడ్డి, ప్రభాకర్, రఘు, మధుసూదన్ రెడ్డి, కాంతం రాజు, నరేందర్ పాల్, శ్రీనివాసరావు, రాజనరేందర్ పాల్గొన్నారు. కాగా, ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి 16 సర్కిళ్ల పరిధిలో నూతనంగా విద్యుత్ కనెక్షన్ పొందిన గృహ, గృహేతర, వ్యవసాయ, పరిశ్రమల విద్యుత్ వినియోగదారులతో మంగళవారం ఫోన్‌లో మాట్లాడారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్‌వోపీ) ప్రకారం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, అవినీతి రహితంగా సమయం లోపు నూతన సర్వీసుల మంజూరు జరుగుతున్నాయా అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు.

రుమటాలజీపై అవగాహన పెంచుకోవాలి

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సునీల్

హనుమకొండ చౌరస్తా, మార్చి 25: రుమటాలజీపై అవగాహన పెంచుకోవాలని ప్రముఖ రుమటాలజిస్ట్ డాక్టర్ వి.సునీల్ సూచించారు. హనుమకొండ కాకాజీ కాలనీలోని శ్రీ ఏషియన్ రుమటాలజీ సెంటర్‌లో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. సుమారు 150 మంది మోకాళ్లనొప్పులు, కీళ్లవాతం బాధితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో కీళ్ల వాతం సమస్య ఎక్కువగా ఉందని, సరైన వ్యాయామం లేకపోవడం, ఆహారపు అలవాట్లు కారణమన్నారు. అమితంగా ఆహారం తీసుకోవడం, నిద్రకు ఎక్కువగా సమయం కేటాయించడం, శరీరక శ్రమ లేకపోవడం కారణమని తెలిపారు. ఈ శిబిరంలో మేనేజ్‌మెంట్ ఎం.మధుకర్, వి.సురేష్ సేవలందించారు.

పోలీసులు గౌరవం పెంచేలా పనిచేయాలి

పోలీస్ స్టేషన్లు తనిఖీ చేసిన సీపీ సన్ ప్రీత్ సింగ్

కటాక్షపూర్ చెక్‌పోస్టు తనిఖీ చేస్తున్న సీపీ సన్ ప్రీత్ సింగ్

ఆత్మకూరు/ దామెర, మార్చి 25: పోలీసులు గౌరవ మర్యాదలు పెంచేలా పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్‌సింగ్ అన్నారు. సీపీ మంగళవారం ఆత్మకూరు, దామెర పోలీస్‌స్టేషన్లను ఆయన సందర్శించారు. పరిసరాలు చూసి, కంట్రోల్ రూంలో సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్‌లో రికార్డు గదులను పరిశీలించారు. స్టేషన్ పనితీరుతోపాటు స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు జరుగుతాయి? ఎంతమంది రౌడీషీటర్లు ఉన్నారు? రోడ్డు ప్రమాదాల సంఖ్య, పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది తదితర వివరాలను సీఐ సంతోశ్, ఎస్‌హెచ్‌వోను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసులు నిజాయితీగా పనిచేయాలన్నారు. ఫిర్యాదులపై వేగంగా స్పందించాలన్నారు. వరంగల్ –భూపాలపట్నం మెయిన్ రోడ్డులో ప్రమాదాలు నివారణకు ముందుస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తుల సమాచారం సేకరించడంతోపాటు రౌడీషీటర్ల ఇళ్లకు వెళ్లి వారు ఎలాంటి పనులు చేస్తున్నారో క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. కాగా, అక్రమ ఇసుక రవాణాకు కట్టడికి ఏర్పాటు చేసిన కటాక్షపురం పోలీస్ చెక్‌పోస్టును డీసీపీ అంకిత్‌కుమార్‌తో కలిసి సీపీ మంగళవారం తనిఖీ చేశారు. రోజూ ఎన్ని వాహనాలు తనిఖీ చేస్తారని, ఇసుక వాహనాలు ఏవిధంగా తనిఖీలు చేస్తారని అడిగి తెలుసుకున్నారు. పరకాల ఏసీపీ సతీష్‌బాబు, సీఐ సంతోశ్, ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, దామెర ఎస్‌హెచ్‌వో ఏఎస్సీ మనన్ భట్, పరకాల ఏసీపీ సతీష్‌బాబు, పరకాల రూరల్ సీఐ రంజిత్‌రావు, ఎస్సై కొంక అశోక్ పాల్గొన్నారు.

కొబ్బరిముక్కల టెండర్‌దారులపై చర్యలు తీసుకోవాలి

ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయ అర్చకులు, సిబ్బంది రాస్తారోకో

రాస్తారోకో చేస్తున్న ఆలయ అర్చకులు, సిబ్బంది

ఐనవోలు, మార్చి 25: ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయ కొబ్బరి ముక్కలు సేకరించే టెండరుదారులపై చర్య తీసుకోవాలని ఆలయ అర్చక, సిబ్బంది మంగళవారం రాస్తారోకో చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కొబ్బరి ముక్కల టెండర్‌దారులు గుండెబోయిన లావణ్య – యాదగిరి గతంలో భక్తులను దూషిస్తూ దాడులకు పాల్పడగా ఈవోకు ఫిర్యాదులు చేయగా నోటీసులు జారీ చేశారు. వాటికి సమాధానం ఇవ్వకపోగా సోమవారం సాయంత్రం ఆలయ కంప్యూటర్ ఆపరేటర్‌ను దూషిస్తూ, ఈవో కార్యాలయం వద్ద దాడికి చేశారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసు స్టేషన్ తీసుకెళ్లి విడిచి పెట్టడంతో మంగళవారం ఉదయం ఆలయ సిబ్బంది ఇంటికెళ్లి తిడుతూ, దాడికి యత్నించడంతో 100కు కాల్ చేసి ఫిర్యాదు చేశారు. వారిపై పలుమార్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. వారి టెండర్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఐనవోలు గర్మిళపల్లి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై పస్తం శ్రీనివాస్ హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. అర్చకులు నరేశ్‌శర్మ, మధుకర్‌శర్మ, మధుశర్మ, దేవేందర్‌శర్మ, సిబ్బంది తాళ్లపల్లి శ్రీకాంత్, నకరకంటి రాజు, కంప్యూటర్ ఆపరేటర్ తీగల రాజు, బొల్లెపల్లి కుమారస్వామి, ఎండీ లతీఫ్, స్వీపర్లు యాదమ్మ, స్వరూప, సుజాత, స్వప్న, రాధిక, కొమురమ్మ పాల్గొన్నారు. ఎస్సైని వివరణ కోరగా పలు ఫిర్యాదులపై గతంలో రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగి భార్యకు రూ.కోటి అందజేత

హనుమకొండ చౌరస్తా, మార్చి 25: ఆర్టీసీ డ్రైవర్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, అతడి భార్యకు యూనియన్ బ్యాంక్ నుంచి రూ.కోటి బీమా చెక్కు బ్యాంకు వరంగల్ రీజినల్ హెడ్ పలుగుల సత్యం మంగళవారం అందజేశారు. ఆర్టీసీ ఉద్యోగులు యూనియన్ బ్యాంకులో సూపర్ శాలరీ అకౌంట్ హోల్డర్లుగా ఉండగా, ప్రమాదంలో మరణించిన వారికి రూ.కోటి ఉచిత బీమా అమలు చేస్తోంది. యూనియన్ బ్యాంకు హనుమకొండ బాలసముద్రం బ్రాంచిలో సూపర్ శాలరీ అకౌంట్ నిర్వహిస్తున్న ఇలాసాగరం రవీందర్ గత ఏడాది సెప్టెంబర్ 21న మామునూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో భార్య కవితకు రూ.కోటి బీమా చెక్కు అందజేశారు. ఏజీఎం మహేశ్, బ్యాంకు మేనేజర్ ఆర్ దిలీప్‌కుమార్ ఉన్నారు.

డంపింగ్ యార్డు తరిమేందుకు ఏకం కండి

మడికొండ, మార్చి 25: మడికొండ శివారులోని డంపింగ్ యార్డ్‌ను తరలించేందుకు మడికొండతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఏకం కావాలని డంపింగ్ యార్డ్ తొలగింపు అడ్‌హక్ కమిటీ పిలుపునిచ్చింది. మడికొండలో డంపింగ్ యార్డ్ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ రూపొందించిన పోస్టర్లను ప్రజలతో కలిసి కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఆటో యూనియన్ నాయకులు ఆటోలకు వెనక పోస్టర్లను అతికించుకున్నారు. తౌటిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, తాడూరి మోహన్, పేపర్ రవి, పైడిపాల రఘుచందర్, వస్కుల శంకర్, పొనగోటి వెంకట్‌రావు, దువ్వ నవీన్, గడ్డం మహేందర్, బొల్లికొండ వినోద్, కొప్పిరాల శైలశ్రీ, మోడెం లావణ్య, కుక్కల రాకేశ్ పాల్గొన్నారు.

ఆశ వర్కర్లపై లాఠీచార్జి నిరసిస్తూ ర్యాలీ

హనుమకొండ చౌరస్తా, మార్చి 25: ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశవర్కర్స్ యూని యన్ సీఐటీయూ పిలుపుమేరకు హైదరాబాద్‌లోని మెడికల్ కమిషనరేట్ కార్యాలయం ఎదుట ధర్నా చేసిన ఆశవర్కర్లపై లాఠీచార్జి చేయడం అక్రమంగా అరెస్టు చేసి కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆశవర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు సీహెచ్ రాజేశ్వరి, ఈ.శోభ, లీల, గొర్రె పుతిలి, రమ, భాగ్య, సంపూర్ణ, స్వప్న, ఎం.కవిత, తార పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

హనుమకొండ, మార్చి 25: లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జరిగిన పీసీ అండ్ పీఎన్‌డీటీ అథారిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ చట్టంపై అవగాహన కల్పిస్తూ బోర్డు అందరికీ కనిపించేలా అన్ని హాస్పిటళ్లలో ప్రదర్శించాలన్నారు. వైద్యాధికారులు రిజిష్టరైన కేంద్రాలతోపాటు రిజిష్టర్ కాని ఆస్పత్రులను కూడా తనిఖీ చేయాలని ఆదేశించారు. పబ్లిక్ స్థలాల్లో పోస్టర్లు ప్రదర్శించాలని, స్వచ్ఛంద సంస్థలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, ఎస్‌హెచ్‌జీ గ్రూపులను భాగస్వాములు చేయాలన్నారు. డీఎంహెచ్‌ఓ డాక్టర్ అప్పయ్య, డీఆర్డీఓ మేనా శ్రీను, డీడబ్ల్యూఓ జే జయంతి, కమిటీ సభ్యులు ఈవీ శ్రీనివాస్‌రావు, ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ బదిలీ

హనుమకొండ, మార్చి 25: వరంగల్ ఆర్వో కార్యాలయంలో జాయింట్–1 సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వర్తిస్తున్న రాంనర్సింహారావు బదిలీ అయ్యారు. ఇటీవల స్టేషన్ ఘన్‌పూర్ సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ ఏసీబీ దాడిలో పట్టుబడగా ఆయన స్థానంలో డీఐజీ ఆదేశాల మేరకు రాంనర్సింహారావును నియమిస్తూ జిల్లా రిజిస్ట్రార్ ఫణీందర్ ఉత్తర్వులు జారీచేశారు. కాగా వరంగల్ ఆర్వో కార్యాలయంలో జాయింట్–2 సబ్ రిజిస్ట్రార్ ఆనంద్ జాయింట్–1 సబ్ రిజిస్ట్రార్‌గా, రికార్డు గది విధులు నిర్వర్తిస్తున్న సీనియర్ అసిస్టెంట్ నస్రీన్‌ను జాయింట్–2 సబ్ రిజిస్ట్రార్‌గా నియమించగా బాధ్యతలు చేపట్టారు.

సబ్ రిజిస్ట్రార్‌పై ఉన్నతాధికారుల విచారణ

హనుమకొండ, మార్చి 25: వరంగల్ ఆర్వో కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సబ్ రిజిస్ట్రార్‌పై ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నట్లు తెలిసింది. నిబంధనలు తుంగలో తొక్కి అక్రమంగా ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేశారని జిల్లా రిజిస్ట్రార్‌కు సదరు సబ్ రిజిస్ట్రార్‌పై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీంతో జిల్లా రిజిస్ట్రార్ ఆ సబ్ రిజిస్ట్రార్‌కు మొదటిసారి నోటీసు జారీ చేసి వివరణ ఇవ్వాలని కోరారు. సరైన సమాధానం రాకపోవడంతో మరోసారి రిమాండర్ జారీ చేసినట్లు సమాచారం. సబ్ రిజిస్ట్రార్ రాతపూర్వకంగా డీఆర్‌కు వివరణ ఇవ్వగా ఆ నివేదికను డీఆర్ ఫణీందర్ డీఐజీకి నివేదించినట్లు తెలిసింది. డీఐజీ ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని కార్యాలయ ఉద్యోగులు చర్చించుకుంటున్నారు.

మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాజన్

న్యూశాయంపేట, మార్చి 25: మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గైనేని రాజన్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. బీసీ కులగణనలో మున్నూరుకాపులకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మే నెలలో జరిగే మున్నూరుకాపు గర్జన సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ముస్లింల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

హసన్‌పర్తి, మార్చి 25: ముస్లింల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఎర్రగట్టు గుట్ట సమీపంలోని కేఎల్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో 1, 2, 55, 65, 66 డివిజన్లకు సంబంధించిన ముస్లింలకు ప్రభుత్వం ఇఫ్తార్ ఏర్పాటు చేసింది. ఎమ్మెల్యే నాగరాజు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి హాజరై ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాసదీక్ష విడిపించి మాట్లాడారు. జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్, తహసీల్దార్ చల్లా ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు వెంకట్రాం నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు రజితా వెంకటేశ్వర్లు, అరుణాకుమారి పాల్గొన్నారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

శాయంపేట, మార్చి 25: ఆరుగురు పేకాటరాయుళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై జక్కుల పరమేశ్ మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మైలారంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా కొందరు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందింది. పోలీసులు దాడి చేసి చల్లా అమరేందర్‌రెడ్డి, నర్